**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 3 | volume: 1 , Issue: 3 | గురువారం 31.07.2025 పేజీలు : 8 వెల : 3.00


# కొత్త పద్ధతిలో ఆసరా ఫించన్ల పంపిణీ



ఆసరా పింఛన్ల పంపిణీ ముఖ గుర్తింపు ప్రక్రియ ద్వారా చేపట్టాలని నిర్ణయించిన ప్రభుత్వం .వేలిముద్రల ద్వారా పింఛన్ల అందజేతలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ ప్రక్రియకు శ్రీకారం ఆసరా పింఛన్ల పంపిణీలో భాగంగా ముఖ గుర్తింపు ప్రక్రియ ద్వారా చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం వేలిముద్రల ద్వారా పింఛన్ల అందజేస్తున్న క్రమంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని భావించి ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు పైలట్ ప్రాజెక్టు కింద ములుగు జిల్లాలో పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా మంగళవారం (జులై 29) నుంచి వివిధ గ్రామాల్లో ముఖ గుర్తింపు ద్వారా పంపిణీకి కార్యాచరణను ప్రారంభించింది. పింఛన్ల పంపిణీలో ఆటంకాలు : ముఖ గుర్తింపు ద్వారా పింఛన్లు అందజేసే క్రమంలో కూడా కొన్ని ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రభుత్వం కేవలం నెట్ సౌకర్యం కలిగిన ఒక సిమ్‌ను మాత్రమే సమకూర్చింది. వారికి సంబంధిత స్మార్ట్ ఫోన్లను సమకూర్చకపోవడంతో తీవ్ర అవస్థలు తప్పడం లేదు. పింఛన్లు తీసుకునే వారి ముఖంపై సరైన వెలుతురు లేకున్నా, వెనక మరొకరు ఉంటే కూడా గుర్తింపులో ఇబ్బంది కలుగుతోంది. దీంతో కొన్ని సందర్భాల్లో మళ్లీ మొదటికే మోసం అన్నట్లుగా వేలిముద్రలకే ప్రాధాన్యం ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది.కొత్త వేలిముద్రల యంత్రాలు : గతంలో వాడిన వేలిముద్రల మెషిన్లు కాకుండా ప్రభుత్వం కొత్త వేలిముద్రల యంత్రాన్ని సమకూర్చడంతో దాన్ని సైతం మొబైల్ ఫోన్‌కు అనుసంధానం చేస్తేనే అది పని చేస్తోంది తప్ప లేదంటే అది మొరాయిస్తోంది. తపాలా కార్యాలయాల్లో పని చేస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు వారి సొంత ఫోన్లను వీటి కోసం వాడుతున్నారు.డాక్ సేవక్‌లకు ప్రత్యేకంగా ట్రైనింగ్ : ఈ క్రమంలో తపాలా సిబ్బందికి ఏదైనా ఫోన్ రావడం, ఛార్జింగ్ అయిపోవడం వంటివి ఎదురైతే లబ్ధిదారులు గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఫేస్ రికగ్నిషన్ కోసం కొన్ని జిల్లాలో మూడు రోజుల క్రితం తపాలా శాఖలో పనిచేస్తున్న డాక్ సేవక్‌లకు ప్రత్యేకంగా ట్రైనింగ్ ఇచ్చారు. పింఛన్లు ఇచ్చే క్రమంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలు, సాంకేతిక ఇబ్బందులను ఎలా అధిగమించాలనే తదితర అంశాలపై అవగాహనను పొందారు. ములుగు జిల్లా వ్యాప్తంగా ఫేస్ రికగ్నిషన్ ద్వారా మొదటి రోజు 7,552 మంది లబ్ధిదారులకు పింఛన్లను విజవంతంగా పంపిణీ చేశారు. సుమారు రూ కోటి 93 లక్షల నగదు లబ్దిదారులకు అందింది. ఇందులో వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితరులు ఉన్నారు. జిల్లాలో మొత్తం 30,158 మంది అర్హులకు పింఛన్ అందుతుండాగా వారికి ప్రతి నెల రూ.8 కోట్ల 11 లక్షల నగదు పంపిణీ చేస్తున్నారు. ఇంకా 22,606 మందికి రూ.6 కోట్ల 18 లక్షల మేర పింఛను డబ్బులను అందజేయాల్సి ఉంది. మూడు నెలలు తీసుకోకుంటే : వరుసగా మూడు నెలలు పింఛను తీసుకోని వ్యక్తులను వలస వెళ్లినట్లుగా గుర్తించి వారి పింఛన్‌ను రద్దు చేస్తారు. అందులో వృద్ధులు, వితంతువులు, చేనేత, గీత, బీడీ కార్మికులు, ఫైలేరియా, హెచ్ఐవీ, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, కిడ్నీ వ్యాధి బాధితులున్నారు. సాధారణ పింఛను నెలకు రూ. 2,016, ఉండగా దివ్యాంగులకు మాత్రం రూ.4,016 ఇస్తున్నారు.


## ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారా?
## అని చిదంబరం అడగడం దారుణం



న్యూఢిల్లీ : పహల్గాం దాడి అమానుష ఘటన అని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. మతం పేరు అడిగి మరీ పర్యాటకులను తీవ్రవాదులు చంపడం దారుణమని మండిపడ్డారు. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగించారు. అమాయక పౌరులపై దాడులు చేస్తే మా ప్రతి స్పందన గట్టిగా ఉంటుందని హెచ్చరించారు. విపక్ష ఎంపిల వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయని, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో ఒకసారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పహల్గాం దాడి బాధితులను కలిసి వారి బాధలు తెలుసుకున్నామని, పహల్గాం దాడి ఘటనను వెంటనే ఎన్ఐఎకు అప్పగించామని వివరించారు. 'శాస్త్రీయ దర్యాప్తు జరపడంలో ఎన్ఐఎకు మంచి పేరు ఉంది, ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారనేందుకు ఆధారాలున్నాయా? అని, కాంగ్రెస్ నేత చిదంబరం ప్రశ్నించారు, మీరు పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నారా?' అని అమిత్ షా ఎద్దేవా చేశారు. పాక్ నుంచి వచ్చారనేందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఉగ్రవాదుల నుంచి పాక్‌లో తయారైన పత్రాలు, చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నామని, కేంద్ర హెూంశాఖ మంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం తగదని అమిత్ షా చురకలంటించారు.


మిగితా 3లో...

## పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి
## వెళ్లడమే దేశభక్తి అవుతుందా?



న్యూఢిల్లీ : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటయ్యాయ్యాయని ఎఐసిసి మల్లికార్జున ఖర్గే తెలిపారు. తమరు ప్రభుత్వ రంగ కారానాలు కాదు.. అబద్ధపు కారా?నాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సింధూర్ పై రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ చర్చలో మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. కీలకమైన అంశంపై పార్లమెంటు లో చర్చ జరుగుతుంటే ప్రధాని నరేంద్రమోడీ సభలో లేరని, కీలకమైన చర్చను వదిలేసి బిహార్ ఎన్నికల ప్రచారానికి వెళ్లారని విమర్శించారు. పహల్గాం ఉగ్రదాడి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జరిగిందని తెలియజేశారు. పార్లమెంటుకు రాకుండా ఎన్నికల ప్రచారానికి వెళ్లడమే దేశభక్తి అవుతుందా? అని ప్రశ్నించారు. పహల్గాం దాడి తర్వాత పార్లమెంటు సమావేశాలు నిర్వహించాలని అడిగితే మోడీ స్పందించలేదని, ఘటన జరిగిన 3 నెలల తర్వాత పార్లమెంటులో చర్చ పెట్టారని మండిపడ్డారు. కచ్చితంగా భద్రతా వైఫల్యమని జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ అన్నారని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ






- కమిషన్ రిపోర్టుతో అసెంబ్లీలో చర్చ..
- కీలక నిర్ణయాల దిశగా రేవంత్ ప్రభుత్వం..!

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌పై ఉత్కంఠ నెలకొంది. రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ గడువు ముగియనుంది. ఇప్పటికే కాళేశ్వరం కమిషన్ విచారణ పూర్తయింది. రేపు ఫైనల్ రిపోర్టుపై పీసీ ఘోష్ సంతకం చేయనున్నారు. ఆగస్టు 1వ తేదీ లేదా 2వ తేదీన తెలంగాణ ప్రభుత్వానికి కాళేశ్వరం రిపోర్ట్ అందజేయనుంది. జస్టిస్ ఘోష్ కమిషన్ గడువును మరో 2, 3 రోజులు రేవంత్ ప్రభుత్వం పెంచే అవకాశాలు ఉన్నాయి. కమిషన్ రిపోర్ట్‌పై అసెంబ్లీలో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌లో ఏయే అంశాలు చేర్చారనే అంశం ఉత్కంఠగా మారింది. కాగా, గత కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరంలో భారీగా అవినీతికి పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సుప్రీమ్ కోర్టు మాజీ జడ్జి పినాకి చంద్ర ఘోష్ కమిషన్‌ను 2024లో రేవంత్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జస్టిస్ ఘోష్ కమిషన్‌తో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపించింది కాంగ్రెస్ ప్రభుత్వం. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పనిచేసిన మంత్రులను, పలువురు కీలక అధికారులను ఈ కమిషన్ విచారణ జరిపింది. ఈ కమిషన్ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్, ఈ ప్రాజెక్ట్‌లో పనిచేసిన అధికారులని క్సూడా విచారించింది. కమిషన్‌కు వారు ఇచ్చిన సమాచారం కూడా కీలకంగా మారింది. అయితే దీనికి తోడు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో పనిచేసిన పలువురు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు జరిగిన విషయం తెలిసిందే. ఈ తనిఖీల్లో పలు కీలక డాంక్యుమెట్లని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకుని ప్రభుత్వానికి సమర్పించారు. అయితే రేపటి(గురువారం)తో జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ పూర్తికానుంది. ఈ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రేవంత్ ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది.

# అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేక
# రైతు మృతి



**– ఆగ్రహం వ్యక్తం చేసిన కుటుంబ సభ్యులు...**

మహబూబ్ నగర్ : ప్రభుత్వ అంబులెన్స్‌లో ఆక్సిజన్ లేక ఓ రైతు మృతి చెందిన సంఘటన పాలమూరు జిల్లాలో చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. మూసాపేట్ మండలం నిజాలాపూర్‌కు చెందిన రైతు భోజయ్య తన వ్యవసాయ పొలంలో పనిచేసుకుంటూ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను మూసాపేట్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించిందని పరీక్షించిన డాక్టర్లు 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రిఫర్ చేశారు. భోజయ్య ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా అంబులెన్స్ లో ఆక్సిజన్ పెట్టాలని వైద్యులు సూచించి పంపించారు. అంబులెన్స్ లో ఆక్సిజన్ లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అంబులెన్స్ సిబ్బందిని అడిగిన వారు సరైన సమాధానం ఇవ్వలేకపోయారు. అంబులెన్స్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చేరుకోగానే భోజయ్య మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. అత్యవసర పరిస్థితుల్లో వాడే అంబులెన్స్‌లో ఆక్సిజన్ సిలిండర్ లేకపోవడంతోనే తమ తండ్రి చనిపోయాడని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

## నిమిష ప్రియ మరణశిక్ష రద్దు వార్తలు అవాస్తవం

న్యూఢిల్లీ : యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిష ప్రియ కేసు మళ్లీ మలుపు తిరిగింది. ఆమె మరణ శిక్షను ర్దు చేశారంటూ వస్తోన్న వార్తలను కేంద్ర ప్రభుత్వ వర్గాలు తోసిపుచ్చాయి. అవన్నీ అవాస్తవమేనని నిమిష ప్రియ మరణశిక్ష రద్దు కాలేదని విదేశాంగ శాఖ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. నిమిష ప్రియ మరణశిక్షను రద్దు చేసేందుకు యెమెన్ అధికారులు నిర్ణయించారంటూ సోమవారం అర్ధరాత్రి భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ లీడర్ కాంతపురం ఎపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. భారత గ్రాండ్ ముఫ్తీ విజ్ఞప్తి మేరకు యెమెన్ లోని సూఫీ ముఖ్య పండితుడు అయిన షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ ఒక బృందాన్ని చర్చల కోసం నియమించారు. ఆ బృందం యెమెన్ ప్రభుత్వంతో పాటు అంతర్జాతీయంగా మధ్యవర్తిత్వం జరిపిందని, చర్చలు ఫలించడంతో మరణశిక్ష రద్దుకు అధికారులు అంగీకరించారని ముఫ్తీ కార్యాలయం పేర్కొంది. ఈ క్రమం లోనే భారత విదేశాంగ శాఖ వర్గాలు దీనిపై స్పందించాయి. నిమిష ప్రియ కేసులో కొంతమంది వ్యక్తుల నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. దీనిపై యెమెన్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి. దీంతో నిమిష ప్రియ కేసు మళ్లీ మొదటికి వచ్చినట్టయింది.

## చైనాలో భారీ వరదలు



చైనాను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఈమేరకు అక్కడి మీడియా కథనాలను వెల్లడిస్తున్నాయి. రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈక్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందినవారే 17వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీ లోని గ్రామీణ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగి పడ్డాయి. దీంతో కొంతమంది ప్రజలు అక్కడే చిక్కుకుపోయారు. నదుల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుం డటంతో దిగువన ఉండే ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని అధికా రులు హెచ్చరించారు. పెద్దఎత్తున కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు కూలిపోయాయి. విద్యుత్తు స్తంభాలు దెబ్బతినడంతో.. పలు ప్రాంతాలు చీకటి మయమయ్యాయి. హెబీలోని లువాన్‌పింగ్ కౌంటీ నరిహద్దుల్లో పలు కార్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ భారీ వర్షాలు, వరదలు తీవ్ర నష్టాన్ని కలిగించాయని చైనా ప్రధానమంత్రి లి క్వియాంగ్ పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.

# మెండు రాజమల్లుకు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 (మనవార్త ప్రతినిధి)**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**
స్పెషల్ జ్యూడిషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు ఘనంగా సన్మానించారు. రాజమల్లు ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు తో వారి అనుభవాలు పంచుకున్నారు. రాజమల్లు 1998 మార్చిలో న్యాయవాదిగా బార్ కౌన్సిల్లో నమోదయి న్యాయవాదిగా విశేష సేవలు అందించారని కొనియాడారు. న్యాయవాద వృత్తిని చేపట్టిన తర్వాత కొత్తగూడెంలో సీనియర్ న్యాయవాది దివంగత సానికొమ్ము కాశిరెడ్డి వద్ద జూనియర్ గా చేరి పలు కేసులలో తన ప్రతిభను చాటుకున్నారు. సానికొమ్ము కాశి రెడ్డి కేటీపీఎస్ స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ అడ్వైజర్ గా ఉండగా కే టీ పీ ఎస్ కు సంబంధించిన పలు కీలక కేసులు వాదించారు. ప్రియాంక అలా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో ప్రియాంక అలా మరియు అప్పటి ఎస్. పి. డాక్టర్ వినీత్ మరియు అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ల చేతుల మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు. ఇప్పుడున్న సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు మరియు అప్పటి కలెక్టర్ ప్రియాంక అల చేతులమీదుగా ప్రభుత్వ అవార్డు ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , అశ్వరావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాజీ టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విప్ రేగ కాంతారావు జిల్లా కలెక్టర్ జితేష్. వి. పాటిల్ మరియు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. రోహిత్ రాజు ల చేతుల మీదుగా ప్రభుత్వ అవార్డు అందుకున్నారు. 7. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరే పల్లి నందా నుండి న్యాయశ్రీ అవార్డును అందుకున్నారు. 8. ఇటీవల కొత్తగూడెంలో స్పెషల్ జుడీసీఎల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పదవిని అలంకరించారు. అంచలంచెలుగా ఎదిగిన మెండు రాజమల్లు న్యాయవాద వృత్తికే తలమానికం. ఆయనకు మనమంతా శుభాకాంక్షలు తెలియజేస అందించాలని, యువ న్యాయవాదులు మెండు రాజమల్లు ను ఆదర్శంగా తీసుకొని న్యాయవాద వృత్తికి వన్నె తేవాలనివారు అన్నారుఈ కార్యక్రములో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ అధ్యక్షులు రత్నకుమార్, ముత్యాల రాజేష్ కత్తి బాలకృష్ణ జక్కుల ఫాల్గుణ సతీష్ వాసు శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకారావు, శ్రీనివాస్, కౌశిక్, సందీప్, సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలోహాపాల్గొన్నారు

# వాసిరెడ్డి మురళిని ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్



**-జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వాసిరెడ్డి మురళి...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 మన వార్తా ప్రతినిధి )**
**చుంచుపల్లి జులై 30 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా నియమితులైన వాసిరెడ్డి మురళి కి ఘనమైన సన్మానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీకి మా కుటుంబానికి అనుబంధం ఉంది సిపిఐ పార్టీ కి సేవలందిస్తున్న దానిని గుర్తించి సిపిఐ పార్టీ అశ్వరావుపేటలో జరిగిన జిల్లా మూడో మహాసభలో ఏకగ్రీవంగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలియజేసిన చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ మాట్లాడుతూ వాసిరెడ్డి మురళిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అందరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మనసున్న మనిషి అని అటువంటి వ్యక్తికి మరల రాబోవు రోజుల్లో సిపిఐ పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ ముత్యాల రాజేష్ కత్తి బాలకృష్ణ జక్కుల పాల్గొన సతీష్ వాసు శ్రీమన్నారాయణ ప్రవీణ్ పోలయ్య నవీన్ కనకరావు శ్రీనివాస్ కౌశిక్ సందీప్ సత్యనారాయణ తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లుహాపాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం క్లబ్ ఏర్పాటు



**-రత్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహణ...**
**-జిల్లాలో స్టావ్ రిపోర్టర్గా పత్రికలో పనిచేస్తున్న విలేకర్ల సమావేశం...**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 (మన వార్తా ప్రతినిధి )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తగూడెం క్లబ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ జిల్లా స్టాపర్లు పాల్గొనడం జరిగింది. పత్రికేయ రంగం అనేది ఈ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉందని సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని ఎంతటి అన్యాయం పైన పోరాడే హక్కు నైతిక విలువలు గౌరవం ప్రాధాన్యతపాత్రికేయియులకే ఉందని ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన అన్నారు బుధవారం రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ ఆఫీస్ లో జరిగిన జిల్లాస్థాయి స్టాఫ్ రిపోర్టుల సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు జరిపారు ఈ సమావేశంలో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని పాత్రికేయులు ఎదురవుతున్న ఇబ్బందులపై ఎలా స్పందించాలో నైతిక విలువలు కూడిన ఈ సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతలపై చర్చించి పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కరపు రత్నకుమారుని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ మండలాల్లో పనిచేసే జిల్లా స్థాయి రిపోర్టర్లు అందరూ పాల్గొనడంహాజరిగింది

# సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**-సబ్ సెంటర్ల నిర్మాణ పురోగతి పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్...**
**వేములవాడ , జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 16 పి. హెచ్.సి సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలలో 3 పి. హెచ్.సి లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని,మరో పి. హెచ్.సి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గంభీర్ రావు పేట రూఫ్ దశలో ఉందని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, సిరిసిల్ల జిల్లాకు మంజూరైన 16 సబ్ సెంటర్ల మంజూరు కాగా 5 సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత మండల తహసిల్దార్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించారు. పి. సెచ్.సి సబ్ సెంటర్ నిర్మాణ పనులు అదేవిధంగా గంభీరావుపేట్ పిహెచ్సి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పి. హెచ్.సి, సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అందుబాటులో పెట్టిందని, పనులు ఆలస్యం కాకుండా ప్రత్యేక చొరువతో పని చేయాలని అన్నారు. అగ్రహారం, తిప్పపూర్ బస్టాండ్ ప్రాంతంలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఆర్ అండ్ బి అధికారులు తదితరులుహాపాల్గొన్నారు.

# రాజన్న ను కుటుంబ సమేతంగా దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్



**వేములవాడ , జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసి స్వామి వార్ల దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచన పూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ వారికి శేష వస్త్రం కప్పి, స్వామివారి ప్రసాదాన్ని అందించారు. దర్శనానికి విచ్చేసిన ఎమ్మెల్యే ని ఆలయ ఈ ఓ రాధా బాయి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయం లో పవిత్రమైన కోడె మొక్కు ను ఎమ్మెల్యే సమర్పించారు. వీరి వెంట ఆలయ ఇన్స్పెక్టర్ నూగూరి నరేందర్, ప్రోటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి మరియు ఇతర ఆలయ సిబ్బందిహాఉన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జిల్లా కో ఆర్డినేటర్ గా రజనీ



**-ఉత్తర్వులు జారీ చేసిన ఫౌండర్ అధ్యక్షులు వెంకటాచారీ...**
**జూలై 30,జగిత్యాల (మన వార్త ప్రతినిధి సాకేత)**
తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జగిత్యాల జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ గా జగిత్యాలకు చెందిన దాసరి రజనీ నియామకమయ్యారు. ఈ మేరకు సంస్థ ఫౌండర్ అధ్యక్షులు, చైర్మన్ చింతపట్ల వెంకటాచారి రజనీ ను నియమిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా కో ఆర్డినేటర్ రజనీ మాట్లాడుతూ..తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ హోల్డర్ అయినటువంటి ఫౌండర్ చైర్మన్ చింత పట్ల వెంకటా చారి స్థాపించడం జరిగిందని, మారిషస్ ప్రధానమంత్రి చేతుల మీదుగా 2012లో రికార్డ్స్ ఆవిష్కరణ జరిగిందని అన్నారు. ప్రపంచంలోని తెలుగు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికే తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ స్థాపించారని తెలిపారు. ప్రస్తుతం సింగపూర్, మలేషియా, యు కే, ఆఫ్రికా, అబుదాబి, కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, సౌదీ అరేబియా, మారిషస్,మొదలగు దేశాల్లో కో-ఆర్డినేటర్స్ పనిచేస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు వెయ్యి మందికి పైగా రికార్డ్ హోల్డర్స్ తో సంస్థ ముందుకు సాగుతుందని, సలహాదారులుగా రమణా చారి, మండలి బుద్ధ ప్రసాద్ లు ఉన్నారని వెంకటాచారిహాతెలిపారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ జూలై 30 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద బుదవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ 320 డీ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనీయం అని ప్రతి నిత్యం ప్రజలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు ఈ రోజు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ బాబురావు జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ లయన్స్ క్లబ్ ల ఆధ్వర్యంలో. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లో లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో హంగర్ రిలీఫ్ కార్యక్రమం అల్పాహారం పంపిణీ అన్నదాన కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించిన, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి, లయన్స్ క్లబ్ ఆఫ్ విస్డం, లయన్స్ క్లబ్ ఆఫ్ మేధా సభ్యులను అభినందించారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్తా, లయన్ నంగునూరి సత్యనారాయణ,లయన్ రామ్ ఫణిదర్ రావు, లయన్ రాజారాం,నేతి శ్రీనివాస్,గుడాల రాధాకృష్ణ, మల్లేశం గౌడ్, డాక్టర్ కుమారస్వామి, దొంతుల సత్యనారాయణ, వర్ధం రాజు,నాగేందర్, జె శ్రీనివాస్,తాటి రాములు, టీచర్ సంతోష్, శ్రీధర్, రాము తదితరులుహాపాల్గొన్నారు

# అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**గజ్వేల్ జూలై 30( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో బుధవారం శ్రావణమాసం పూజలలో భాగంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రత్యేక పూజల్లో పాల్గొన్న లయన్స్ క్లబ్ 320 డీ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు మాట్లాడుతూ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని లయన్ బాబురావు జన్మదినం సందర్భంగా వారు, వారి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయంలో పూజలు నిర్వహించిన లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో పురోహితులు నిరంజన్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ జగ్గయ్యగారి శ్రీనివాస్,లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ మల్లేశం గౌడ్ ,లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ నాగేందర్, డాక్టర్ లయన్ కుమార స్వామి, లయన్ రామ్ ఫణిదర్ రావు,లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షురాలు డాక్టర్ లయన్ శైలజ,లయన్ సునీత,లయన్ మేఘమాల, లయన్ స్రవంతి, లయన్ సుజాత, లయన్ రాజ్యలక్ష్మి, తదితరులుహాపాల్గొన్నా

## ఉగ్రవాదులు పాక్ నుంచే వచ్చారా? అని చిదంబరం అడగడం దారుణం..

### మొదటి పేజీ తరువాత...

దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు గమనించి కాంగ్రెస్ నేతలు మాట్లాడాలని సూచించారు. ఆపరేషన్ సింధూర్‌పై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరంగా చెప్పారని, పహల్గాం తీవ్రవాదుల దాడిలో 26 మంది మృతి చెందారని, మృతుల్లో నేపాల్ వ్యక్తి కూడా ఉన్నారని తెలియజేశారు. పహల్గాం దాడి కేవలం పర్యాటకులపై కాదు అని, దేశంపై దాడి పరిగణించాలని, పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఆనాడు 140 కోట్ల మంది ప్రజల గుండెచప్పుడును ప్రధాని మోడీ వివరించారని అమిత్ షా గుర్తు చేశారు. పాక్‌పై దాడులు చేసేందుకు భద్రతాబలగాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని, మే 7న ఆపరేషన్ సింధూర్ చేపట్టామని, 9న ఉగ్ర శిబిరాలు ధ్వంసం చేశామని, మన భద్రతా దళాల దాడుల్లో ఒక్క పాక్ పౌరుడు కూడా మరణించలేదన్నారు. పాక్‌లో వందల కిలో మీటర్ల లోపలికి వెళ్లి ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేశామన్నారు. భద్రతా దళాల దాడుల్లో పలువురు ఉగ్రవాద నేతలు కూడా హతమయ్యారని వివరించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని ప్రపంచానికి చాటిచెప్పామని, పాకిస్థాన్ దాడుల్లో ఇక్కడి గురుద్వారా, దేవాలయం ధ్వంసమయ్యాయని హెూంశాఖ మంత్రి తెలియజేశారు.

## పోచమ్మ బోనాల పండగకు హాజరైన మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్



**హనుమకొండ జూలై 30(మనవార్త ప్రతినిధి):**శ్రావణమాసం లో గ్రామ దేవతలైన పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా సంతోషదాయకమని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. 54 వ డివిజన్ పోచమ్మకుంట లో బుధవారం రోజున కుమ్మరి సంఘం వారు నిర్వహించిన బోనాల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. గ్రామ దేవతల చల్లని దీవెనలు ప్రజలందరి పై ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని తెలంగాణ లో ఆనవాయితీగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించుకుంటామని తెలిపారు. కార్యక్రమం లో కార్పొరేటర్లు సోదా కిరణ్,సంకు నర్సింగ్,మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ,సంఘం నాయకులు కందికొండ వేణుగోపాల్,పైడిపాల అశోక్, శ్రీను,జనార్దన్,సదానందం నాయకులు కేశోజు ప్రణయ్,శ్రీధర్, నరేందర్,తదితరులుహాపాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**-ఐనవోలు తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి ఫైళ్ళు, రిజిస్ట్రేషన్స్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్...**

హనుమకొండ జిల్లా జూలై 30(మనవార్త ప్రతినిధి):భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్,భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్, రిజిస్ట్రేషన్ల గురించిన వివరాలను తహసీల్దార్ విక్రమ్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్,ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశమయ్యారు. భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేసి వాటిపై క్షేత్ర స్థాయిలో విచారణ చేసి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్,ఆర్ఐ లు,ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయి



**-వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ జూలై 30(మనవార్త ప్రతినిధి):**పదోన్నతులతో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎస్సైలుగా పదోన్నతి పొందిన,ఇ. రాజు,వి. జయకుమార్,బి. రాజమౌళి, పి. సారయ్య,యం. నరేంద్ర చారి బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా కు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పదోన్నతి పొందిన అధికారుల భుజాలపై నక్షత్రాలను అలంకరించి అభినందనలు తెలియజేసారు అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసుల పట్ల భరోసా నమ్మకాన్ని కలిగించడంతో పాటు,నిరుపేద ప్రజలకు పోలీస్ అధికారులు అండగా నిలవాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పదోన్నతి పొందిన ఎస్ఐలకుహాసూచించారు.

## కేరళ రాష్ట్ర తరహాలో లక్ష రూపాయలు కూలి బందు ఇవ్వాలి ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం

### హామీ ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలి సిపిఎం డిమాండ్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 (మనవార్త ప్రతినిధి,)** సుజాతనగర్:-సిపిఎం సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా ఈరోజు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు రాఘవపురం గ్రామంలో నాటు వేసే కూలీల వద్దకు వెళ్లి వారితో కలిసి నాటువేసి వారితో కలిసి భోజనం చేసి ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకున్నారు సిపిఎం మండల కమిటీ బృందం మండల కార్యదర్శి వీర్ల రమేష్ , కాట్రాల తిరుపతిరావు,గండమాల భాస్కర్, చీపి వెంకన్న,రాములు,తంబళ్ళ స్వామి దాస్ తదితరులు కూలీలతో నాటువేసి వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాటుకూలిలు రోజంతా కష్టపడి పనిచేసిన ఒక ఎకరాకు 5000 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని నాటువేసి వచ్చిన డబ్బులతో జీవనం కష్టంగా ఉందని కేరళ తరహాలో కూలి బంధు పథకం అమలు చేయాలని. రెక్కలు ముక్కలు చేసుకునేటువంటి వ్యవసాయ కూలీలకు ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయలు ఇవ్వాలని వచ్చినటువంటి కూలి దేనికి సరిపోవటం లేదని వ్యవసాయ కూలీలకు ఏదైనా ఆరోగ్యం బాగాలేక రోగం వస్తే వైద్యం చేయించుకోలేని పరిస్థితి లో కూలీలు ఉన్నారని ఒకపక్క పెరిగిన ధరలతో కొనలేని తినలేని పరిస్థితిలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇంతవరకు అమలు కాలేదని వెంటనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని, వ్యవసాయ కూలీలకు దినసరి కూలి950 రూపాయలు ఇవ్వాలని. విద్య, వైద్యం ఉచితంగా అందించాలని ,రెక్కల కష్టాన్ని నమ్ముకున్న వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం బ్యాంకు రుణం ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయలు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్,శాఖ కార్యదర్శి చీపు వెంకన్న సిపిఎం సీనియర్ నాయకులు మురిపిటి రాములు సిపిఎం నాయకులు తంబళ్ల స్వామి దాస్ వ్యవసాయ కూలీలు మద్దబోయిన రామారావు,తెల్లబోయిన రమేష్ తదితరులుహాపాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి, నడిచే మొక్క కావాలి




**-రామవరం టూ టౌన్ సి.ఐ ప్రతాప్, సి పి ఐ.కార్యధర్శి సాభిర్ పాషా..**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 (మన వార్తా ప్రతినిధి)**

చుంచుపల్లి జూలై 30 (చిల్డ్రన్) ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా, ఇది జమాతే ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో నడిచే చిన్న పిల్లలు సంస్థ. ఈ సంస్థ 6 నుంచి 14 సంవత్సరాల లోపు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించడానికి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దైవభీతి ఆధారా సత్ సమాజ నిర్మాణానికి కృషి చేస్తుంది దేశంలో పట్ల అంకితభావం, సమాజం లో మంచి అలవాట్లు పెంచే కార్యక్రమంలు చెపడుతుంది. ఇస్లాం పర్యావరణ పరిరక్షణ కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా దేశ వ్యాప్తంగా చేపట్టిన మిషన్ ప్లాంటేషన్ లో భాగం గా ఈ రోజు కొత్త గూడెం కార్పోరేషన్ 12 వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఇందులో ముఖ్య అతిథిలుగా భారత్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి సాబిర్ పాషా, టూ టౌన్ సిఐ ప్రతాప్ మాట్లాడుతూ పిల్లలకు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యత కూడా బోధిస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షణ బాధ్యత అప్పగించినా జమాతే ఇస్లామి హింద్ వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిల్డ్రన్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా. పిల్లలు మాట్లాడుతూ దివ్య ఖుర్ఆన్ లో మేము ఈ సృష్టిని సమ తుకంగా సృష్టించినట్లు, ఆ సమతుల్యాన్ని భంగపరచకండి అని సెలవిచ్చాడు అల్లాహ్. ప్రళయం ముంచుకు వస్తుంది అని తెలిసిన మీ చేతిలో ఒక మొక్క ఉంటే దానిని నాటి వేయమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. భూమి మీద ఒక మొక్క నాటితే అల్లాహ్ స్వర్గం లో ఒక మొక్క నాటుతాడు అని తెలిపి మొక్కలు పెంచేలా 1500 సంవత్సరాల క్రితమే ప్రోత్సహించారు. అనవసరంగా చెట్టు ఆకు కూడా తెంచ రాదని, ప్రవహించే నది పక్కనే ఉన్న నీటిని వృధాగా ఖర్చు చేయరాదని హెచ్చరించారు. ఈ బోధనలను సర్వ వ్యాప్తి చేసి పర్యావరణ పరిరక్షణ కోసం "చేతులు మట్టిలో మనసులో దేశం ప్రేమ " అన్న నినాదం తో చిన్న నాటి నుంచే పిల్లల్లో అవగాహన కలిగించడం కోసం దేశ వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాం తెలిపారు. కేవలం మొక్కలు నాటకమే కాదు దేశం పట్ల ప్రేమ కూడా పెంపొందించే పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం జూన్ నుంచి జూలై మాసం లో దేశ వ్యాప్తంగా లక్ష చెట్లు నాటి వాటిని పరిరక్షించే బాధ్యత తీసుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి పిల్లవాడు తాము చదివే పాఠశాలల్లో, తాము నివసిస్తున్న వీధి లో, మసీదుల్లో ఒక మొక్కను నాటి దానిని పరిరక్షణ చేసే బాధ్యత తీసుకునేలా చేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం చిన్నారులు చేసిన ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా రుద్రం పూర్ మరియు రామవరం జమాతే ఇస్లామి శాఖా వారి ఆధ్వర్యంలో (సి ఐ. ఓ.) స్థానిక సుభాష్ చంద్రబోస్ నగర్ రామవరం లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ లో. పిల్లలు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జమాత్ అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ,. సభ్యులు అబ్దుల్ బాసిత్, షమీం, అజ్మత్, పర్వీన్ సుల్తానా, ఇర్ఫాన్, జావిద్, సుధాకర్ టీచర్లు . తదితరులుహాపాల్గొన్నారు.

## సుజాత విద్యానికేతన్ పాఠశాలలో మొక్కల పంపిణి



**హాసన్ పర్తి జూలై 30(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా హాసన్ పర్తి 66వ. డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో వనమహోత్సవము 2025 మొక్కల పంపిణీ కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరెడ్డి, గౌరవ అతిథులుగా 66వ. డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్. హాజరై ముఖ్య అతిథులు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ. చెట్లు మనకు ప్రాణవాయువునిస్తాయని అంతేకాకుండా నీడను పండ్లు పూలను అనేక పక్షులు,క్రిమి కీటకాలకు ఆవాసముగా ఉపయోగపడతాయని కాబట్టి చెట్లను పెంచాలని తెలిపినారు అంతేకాకుండా ఈనాటి సాంకేతిక యుగంలో మానవ స్వార్థంతో భూమిపై ఉన్న అనేక సహజ వనరులను విచ్చలవిడిగా వినియోగిస్తూ అడవులను నరికి వేయడం వలన వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్ పెరిగి క్లోరోఫ్లోరో కార్బన్ల వలన ఉష్ణోగ్రతలు పెరిగి రుతు చక్రము తలకిందులై అకాల వర్షాలు భూకంపాలు ప్రకృతి విపత్తుల ఏర్పడి మానవ జీవనమే కాకుండా పశుపక్షాదులు క్రిమి కీటకాలకు ప్రమాదం ఏర్పడి జీవించలేని పరిస్థితులకు కారణమవుతున్నామని అందుకు ఏకైక పరిష్కారము చెట్లను పెంచడమే అని విద్యార్థులకు ఉద్బోధించినారు అంతేకాకుండా విద్యార్థులు క్రమశిక్షణతో క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి విద్యతో పాటుగా ఏర్పరుచుకున్న లక్ష్యాలకు అనుగుణంగా కష్టపడి ఆయా రంగాలలో స్థిరపడాలని తెలిపినారు ఇటువంటి మంచి కార్యక్రమంలో భాగస్వామిని అయినందుకు చాలా సంతోషంగా ఉందని అందుకు పాఠశాల కరస్పాండెంట్ ఆకుతోట శాంతారామ్ కర్ణ కి అభినందనలు తెలిపినారు అతిథి కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా అటవీ విధ్వంసం వలన ఏర్పడుతున్న ప్రకృతి విపత్తులకు చెట్లు నాటడమే పరిష్కారమని ప్రతి సంవత్సరము సుజాత విద్యానికేతన్ పాఠశాల వారు మొక్కలను విద్యార్థులచే నాటించి వాటిని సంరక్షించడం చాలా గొప్ప కార్యక్రమము అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా జూలై ఆరో తారీఖున అమ్మ పేరుతో మొక్కను నాటాలని 10 కోట్ల మొక్కలను దేశవ్యాప్తంగా నాటించడం జరిగినదని విద్యార్థులు కూడా చెట్లను నాటి ప్రకృతిని కాపాడాలని కోరినారు పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ. గత 30 సంవత్సరాలుగా పాఠశాల పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో హరిత పేరుతో ప్రతి సంవత్సరము1000 మొక్కలను విద్యార్థులు తల్లిదండ్రులకు పంపిణీ చేసి పెంచుతున్నామని ఇప్పటివరకు సుమారు 30 వేల మొక్కలను గ్రామంలో పబ్లిక్ ప్రదేశాల్లో దేవాలయాలు చర్చిలలో చుట్టుపక్కల గ్రామాల్లో నాటించడం జరిగినదని ఇందుకుగాను పర్యావరణ మిత్ర అవార్డు మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం చేతుల మీదుగా మరియు పర్యావరణ మిత్ర ప్లస్ ప్లస్ అవార్డు ఆరు జాతీయస్థాయిలో అవార్డులు తీసుకోవడం జరిగినదని ఇద్దరు రాష్ట్రపతులు ఐదుగురు కేంద్ర మంత్రులు ఇద్దరు గవర్నర్లు చే జాతీయ రాష్ట్ర స్థాయి అవార్డులు తీసుకోవడం జరిగినదని విద్యార్థులు చెట్లను అమ్మ పేరుతో నాటాలని ఇకముందు కూడా ఈ పర్యావరణ కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థులకు విద్యతో పాటు జీవన నైపుణ్యాలు పెంపొందించడానికి సంస్కారవంతమైన నడవడికను అలవర్చుకోవడానికి ప్రతి సంవత్సరము అనేక సహ పాఠ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు అనంతరము పాఠశాల ఆవరణలో అతిథులచే మొక్కలు నాటించడం ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుహాపాల్గొన్నారు.

## హలో బిసి చలో గోవా పోస్టర్ ఆవిష్కరణ



**కరీంనగర్, జులై,30( మన వార్త ప్రతినిధి):**
బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో ము కరంపురలోని మహాత్మజ్యోతిబాపూలే మైదానంలో హలో బిసి చలో గోవా పోస్టర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మేమెంతో మాకంత అనే నినాదంతో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిద్దాం అని బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యులు బీపీ మండల్ ఆగస్టు 7న జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం బిపి మండల్ డే ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని , ఈసారి ఆయన జయంతిని శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియం గోవా యూనివర్సిటీ దగ్గర సాంటాక్రోచ్ గోవాలో అఖిలభారత జాతీయ ఓబీసీ పదవ మహాసభను బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరుగుతున్నట్లు తెలిపారు . ఓబిసి మహాసభ విజయవంతం చేయాలని 42 శాతం అసెంబ్లీలో ఆమోదప్ప పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో చేర్చి తెలంగాణ బీసీలకు న్యాయం చేయాలని ప్రధాన డిమాండ్లతో జాతీయ ఓబీసీ మహాసభలో అనేక తీర్మానాలు చేయనున్నట్లు పేర్కొన్నారు. బీసీల అభివృద్ధి దేశాభివృద్ధిగా బీసీల జెండా ఢిల్లీ కోటపై ఎగరవేయాలని డిమాండ్లతో ప్రధానికి వినతి పత్రం సమర్పించి రాష్ట్రపతితో ఆమోదించేల చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు , బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు నా రోజు రాకేష్ చారి ,  యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ , రాష్ట్ర సహాయ కార్యదర్శి రంగు సంపత్ గౌడ్ , బియ్యని తిరుపతి బోయిని ప్రశాంత్, జ్యోతి, శ్రావణి, అరుణ , తిరుమల, రాజ్ కుమార్ , గుమ్మడి శ్రీనివాస్, కుసుంబా ఆదర్శ్, చింటూ, దుప్పటపల్లి మురళి తోపాటు బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులుహాపాల్గొన్నారు.

## జననసురక్ష బీమా పథకాల మీద అవగాహన సదస్సు



**–హాజరైన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ డైరెక్టర్ చిన్మోమ్ కుమార్...**
**–సైబర్ మోసాలు..రక్షణపై అవగాహన కల్పించాలి..**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ఆర్థిక సేవల శాఖ (డియఫ్ఎస్) మార్గదర్శకాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం గ్రామంలో జిల్లా లీడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున జననసురక్ష బీమా పథకాల మీద అవగాహన సదస్సు నిర్వహించబడింది. కార్యక్రమానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ డైరెక్టర్ చిన్మోయ్ కుమార్ ముఖ్య అతిథిగా  హాజరైయ్యారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ మాట్లాడుతూ పథకాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించడమే కాకుండా , ప్రధాన మంత్రి జనధన్ యోజన ఖాతాలను తెరవడం , ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన , అటల్ పెన్షన్ యోజనలో నమోదు ప్రక్రియలపై దృష్టి సారించారు. అలాగే ప్రస్తుత ఖాతాల రీ–కేవైసీ ప్రాముఖ్యత , సైబర్ మోసాల నుంచి రక్షణపై అవగాహన కల్పించారు. బిసిలు , సీఎస్పి లు , సిఎఫ్ఎల్ , సిబ్బంది బ్యాంకు సిబ్బంది సహకారంతో వేర్వేరు కౌంటర్ల ద్వారా బీమా పథకాల నమోదు నిర్వహించబడింది. ఆర్బిఐ  అధికారులు శిబిర నిర్వహణను పర్యవేక్షించి , ప్రజలతో ముఖా ముఖిగా మాట్లాడి ఆ ప్రాంతంలో బ్యాంకింగ్ సౌకర్యాల లభ్యతపై ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి  ఆర్.బి.ఐ జనరల్ మేనేజర్ సుప్రభాత , ఏజీఎం లక్ష్మి శ్రావ్య , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ జీఎం  (యఫ్ఐ) కృష్ణ శర్మ , లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ శివరామకృష్ణ , టి జి బి రీజనల్ మేనేజర్ ఆశాలత , ఎస్ ఎస్ టి , ఎన్జీవో , (సిఎఫ్ఎల్) ప్రాజెక్ట్ డైరెక్టర్ , రాష్ట్ర డైరెక్టర్  ఆంజనేయులు , అదనపు డిఆర్డిఓ జంగారెడ్డి , డీపీఎం ప్రభాకర్ , ఎంపీడీఓ బొమ్మలరామారం రాజ త్రివిక్రం , ఏపిఎం రమణ నాయక్ , ఎస్బిఐ , డిజిబి బ్రాంచ్ మేనేజర్లు , సిఎఫ్ఎల్ సిబ్బంది , లీడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులుహాపాల్గొన్నారు.

## కనాజిగూడ గ్రాండ్ విస్టా, మనసా సరోవర్ విల్లాస్ వాసుల వినతిపత్రం..



**–డ్రైనేజ్ రీమోడ్లింగ్, రోడ్డు సదుపాయం కోరుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం...**
**మల్కాజ్గిరి జిల్లా జూలై 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**
కనాజిగూడ గ్రాండ్ విస్టా మరియు మనసా సరోవర్ విల్లాస్ కాలనీల వాసులు స్థానిక సమస్యల పరిష్కారార్థం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాసులు డ్రైనేజ్ వ్యవస్థ రీమోడ్లింగ్, అలాగే రోడ్డు నిర్మాణం అత్యవసరం అని తెలిపారు. మౌలిక వసతుల లోపం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాసులు తెలియజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ పాల్గొని ప్రజల అభ్యర్థనకు మద్దతు తెలిపారు. వాసుల తరపున బాలకృష్ణ, మనీష్, సూర్యప్రకాశ్, భరగవ్ తదితరులు ఈ వినతిపత్రం అందజేశారు. వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమస్యలను సమగ్రంగా పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుంటామనిహాభరోసాహాఇచ్చారు.

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**వేములవాడ , జూలై 30 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు రమ దంపతుల కుమార్తె దక్షిత మధ్యప్రదేశ్ లోని కత్ని లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు  వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షిత చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. ఉన్నత చదువులు చదివేందుకు దక్షిత కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు దక్షిత తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలుహాతెలిపారు.

## ప్రభుత్వ భూములు కబ్జాలకు గురి కాకుండా పరిరక్షణ



**–ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడేలా కేటాయింపులు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**
**మల్కాజ్గిరి జూలై 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** :మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని అంతాయిపల్లి కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి మల్కాజ్గిరి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా అవసరాలకు అనుగుణంగా భూముల కేటాయింపులపై వినతిపత్రం సమర్పించారు.ఎమ్మెల్యే ముఖ్య ప్రభుత్వ భూముల రక్షణ ప్రభుత్వ భూములు కబ్జాలకు గురవుతున్నాయని, వాటిని కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలి అని విజ్ఞప్తి చేశారు.ఆరోగ్య,విద్యా సదుపాయాలుమల్కాజ్గిరి నియోజకవర్గంలో ఆరు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల (యూపిహెచ్ సి) కోసం ప్రభుత్వ భూములు కేటాయిస్తే జిహెచ్ఎంసి ద్వారా నిర్మాణం చేపడతామని తెలిపారు.15వ ఫైనాన్స్ కమిషన్ కింద నిధులు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.వాజ్ పాయ్ నగర్ ఇంటర్మీడియట్, డిగ్రీ కాలేజీల అభివృద్ధికి ఇప్పటికే రెండున్నర కోట్ల రూపాయలు కేటాయించినందుకు కలెక్టర్ కి కృతజ్ఞతలు తెలిపారు.మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ నియోజకవర్గం లోని ప్రభుత్వ ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని జిహెచ్ఎంసి ద్వారా మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్స్ నిర్మాణానికి కేటాయించాలని కోరారు.స్మశాన వాటికలుముస్లిం,క్రిస్టియన్ సమాజాల కోసం ప్రత్యేక స్మశాన వాటికలకు భూములు కేటాయించాలని అభ్యర్థించారు.కుల, కమ్యూనిటీ అవసరాలు మల్కాజ్గిరి లో అధికంగా ఉన్న బ్రాహ్మణ కులస్తుల కోసం బ్రాహ్మణ కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని సూచించారు.మహిళలకు ఉపాధి కల్పనలో భాగంగా కుట్టుమిషన్లు అందజేయాలని కోరారు.సర్వేలు సర్వే నంబర్ 844లోని 55 ఎకరాల స్థలం కబ్జాలకు గురవుతున్నదని, అక్కడ నవోదయ స్కూల్ ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.మౌలాలి వోక్స్ బోర్డ్ భూములలో రిజిస్ట్రేషన్లు జరగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అల్వాల్ జొన్నబండ సర్వే నంబర్ 22, 23లలో ప్రైవేటు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, వాటిని నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు.జీవో 58, 59 అమలు పేదలకు అన్యాయం జరగకుండా దరఖాస్తులను పరిశీలించి,ల్యాండ్ రెగ్యులరైజేషన్ జరపాలని సూచించారు.కలెక్టర్ స్పందన ఎమ్మెల్యే అభ్యర్థనలను కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సానుకూలంగా స్వీకరించి, సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత,రాము యాదవ్,తోట నరేందర్ రెడ్డి,డోలి రమేష్,చిన్న యాదవ్,శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి,లక్ష్మణ్ యాదవ్,హేమంత్ పటేల్,యాదగిరి గౌడ్, రాజశేఖర్ రెడ్డి,రాజు, విజయ్ శేఖర్,జనార్ధన్, అరవింద్,అరుణ్, విజయ్, ఉష శ్రీ, సూర్యకుమారి,పర్వీన్ తో పాటు వివిధ కాలనీలు, బస్తీల వాసులు,కుల సంఘాల నాయకులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలోహాపాల్గొన్నారు.

## ఇల్లంతకుంట రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం






**ఇల్లంతకుంట,జూలై 30 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా తూముకుంట మోహన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ రాజయ్య, కోశాధికారిగా సార మల్లేశం ఎన్నికయ్యారు.అలాగే,అసోసియేట్ అధ్యక్షునిగా ఏ తిరుపతిరెడ్డి,ఉపాధ్యక్షునిగా సామజలపతి రెడ్డి,మహిళా ఉపాధ్యక్షురాలిగా సాదుల అరుణ,జాయింట్ సెక్రటరీగా పండుగ వెంకటి,ఆర్గనైజింగ్ సెక్రటరీగా యామ మైసయ్య,పబ్లిసిటీ సెక్రటరీగా షాబుద్దీన్ ఎంపికయ్యారు.జిల్లాకౌన్సిల్ సభ్యులుగా కే.మోహన్ రెడ్డి,సిహెచ్.బాల నాగయ్యల్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం సభ్యులు టీవీ లక్ష్మణరావు ఎన్నికల అధికారిగా,పరిశీలకులుగా వి.రాజిరెడ్డి,జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు ఎం.బలరాం,ప్రధాన కార్యదర్శి సిహెచ్.సుధాకర్,మాజీ మండల అధ్యక్షుడు కట్ట నరసింహారెడ్డి,సభ్యులు ఎస్.హరికుమార్ రావు,ఎస్.వెంకటరెడ్డి,ఐరెడ్డి ప్రతాప్‌రెడ్డి తదితరులుహాపాల్గొన్నారు.

## అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై ప్రజల ఆగ్రహం



**మల్కాజ్గిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :**
అల్వాల్ సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. నిబంధనలకు మించి నిర్మాణం చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి చెప్పిన మాటలు కాగితాలపైనే మిగిలిపోతున్నాయని క్షేత్రస్థాయిలో మాత్రం అక్రమ కట్టడాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. అధికారులు చూసి చూడనట్టుగా వివరిస్తున్నారు. నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా మౌనం పాటిస్తున్నారని కాలనీవాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నోటీసులు ఇచ్చాము అని చెప్పి చేతుల దులుపుకుంటున్న అధికారుల నిర్లక్ష్యం వల్లనే అక్రమ కట్టడాలు పెరుగుతున్నాయని ప్రజలు మండిపడుతున్నారు.

## పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా



**మల్యాల, జులై30(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం గుడిపేట గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమంలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యకర్తలు రానున్న స్థానిక ఎలక్షన్లో అన్ని స్థానాలు గెలవడం కోసం, పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని పార్టీ శ్రేణులు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లీశ్వరి బతిని శ్రీనివాస్ గౌడ్, దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శనిగారపు తిరుపతి , గొట్టే హనుమాన్లు , ఇట్టిరెడ్డి అంజిరెడ్డి, అంజిరెడ్డి , సంత ప్రకాష్ రెడ్డి, గడి అనిల్, నాగులపేట సంజీవ్, కొరిపు వెంకటేష్, కోటపల్లి బాబు, మరాటి కమలాకర్, సల్మాన్, మోహన్, అంజి, రమేష్ తదితరులుహాొపాల్గొన్నారు

## ఐదవ వార్షిక జాతీయ విద్యా విధానం - 2020 కార్యక్రమం




**గంభీరావుపేట. జులై 30 మనవార్త ప్రతినిధి**
ఢిల్లీ నగరంలోని ప్రతిష్టాత్మక భారత మండపంలో, జూలై 29, 2025న ఐదవ వార్షిక జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి 2020) కార్యాచరణలో భాగంగా ఒక వైభవోపేతమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, స్వతంత్ర విద్యా శాఖ మంత్రి జయంత్ చౌదరి మరియు కేంద్ర ఉన్నత విద్యా సహాయ మంత్రి డా. సుకాంత మంజుందార్ హాజరై కార్యక్రమాన్ని నూతన విద్యా విధానం పై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు 2025" లో జాతీయ స్థాయికి ఎంపికైన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జెడ్‌పీహెచ్ఎస్ దమ్మన్నపేట పాఠశాల విద్యార్థినులు మరియు గైడ్ టీచర్ తాడూరి సంపత్ కుమార్ ని ప్రత్యేకంగా అభినందించారు. పల్లె ప్రాంతంలోని విద్యార్థులు వినూత్న ఆలోచనలతో దేశవ్యాప్తంగా టాప్ 27 జట్లలో స్థానం దక్కించుకున్నందుకు వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యా మంత్రివర్యులు మాట్లాడుతూ, గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు విద్యా విధానం కొత్త మార్గదర్శకాలను సృష్టిస్తోందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఆవిష్కరణ శక్తిని ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థుల ఉత్సాహాన్ని మరింత పెంపొందించేందుకు, నేషనల్ సైన్స్ సెంటర్, న్యూ ఢిల్లీలో సందర్శి%శీ%చే అద్భుత అవకాశాన్నిహాొఅందించారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనికి చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**-ఎరువుల కొరత లేదు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవు..**
**దేవ్ కుమార్చేగుంట జూలై 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రంలోని పలు ఎరువులు విత్తనాలు దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఎక్కడ కూడా లేదని యూరియా కోసం రైతులు ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు మెదక్ జిల్లాలో 33 43 మెట్రిక్ యూరియా నిలువ ఉన్నదని, ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు విక్రయించిన తెలిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు, రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయించిన యూరియాకు వేరే అంటగట్టి బలవంతంగా రైతులకు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు, రైతులు కూడా యూరియాను అధికంగా వాడకూడదని తగిన మోతాదులో మాత్రమే వాడాలని ఆయన రైతులకు సూచించారు, నానో యూరియా అని కూడా పంట కాలంలో ఒకటి నుండి రెండుసార్లు పిచికారి చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తో పాటు సిబ్బందిహాొపాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనంలో అధికారుల తనిఖీలు



**గంభీరావుపేట. జులై 30 మనవార్త ప్రతినిధి**
గంభీరావుపేట మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న 108 వాహనాన్ని ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, సూపర్వైజర్ అరుణ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంబులెన్స్‌లో గల అత్యవసర మందులు, పరికరాలు, ఆక్సిజన్, పలు రికార్డులను పరిశీలించారు. స్టాఫ్‌ను పలు విషయాలు అడిగి తెలుసుకున్న అధికారులు 108 సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని సిబ్బందికి ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎంటి సత్తయ్య, పైలెట్ స్వామిహాొపాల్గొన్నారు.

## దీపపు కాంతి ఎరపై అవగాహన కల్పించిన వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ




**రామాయంపేట జూలై 30(మన వార్త ప్రతినిధి నరేందర్)** తల్లి పురుగులు పంటలపై ప్రత్యక్షంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా పరోక్షంగా ఎక్కువ సంఖ్యలో గుడ్లను పెట్టి వాటి ద్వారా పంటలకు ఆర్థికంగా నష్టం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో వాటిని అరికట్టడానికి ఏకైక మార్గం దీపపు కాంతి ఎర, మార్కెట్లో దొరికేటువంటి లైట్ ట్రాప్ ధర సుమారుగా మూడు నుంచి నాలుగు వేల రూపాయల్లో లభ్యమవుతుంది చిన్న సన్నకారు రైతుల సౌలభ్యం కోసం అతి తక్కువ ఖర్చుతో తయారు చేయబడినటువంటి దీపపు కాంతి ఎర వాడకంపై అవగాహన కల్పించరూ రామయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో లక్ష్మి అనే మహిళ రైతు క్షేత్రాన్ని పర్యటించి వరి మరియు మునగ పంటలను పరిశీలించి కాండం తొలిచే పురుగుల తల్లి పురుగుల నియంత్రణ కోసం అతి తక్కువ ఖర్చుతో తయారుచేయబడి పొలంలో ఏర్పాటు చేసిన దీపపు ఏరను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు రాజనారాయణ మాట్లాడుతూ ఈ లైట్ ట్రాప్ వాడకం ద్వారా అధిక సంఖ్యలో తల్లిపురుగులను విద్యుత్ కాంతికి ఆకర్షించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అతి సులభంగా అతి సమర్థవంతంగా వివిధ పంటలలో సోకేటువంటి కాండం తొలుచు పురుగుల తల్లి పురుగులను ఆకర్షించి చంపివేయవచ్చు అని తద్వారా తరువాత దశలో వీటి నియంత్రణ అతి సమర్థవంతంగా చేపట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో వీటి తయారీకి కేవలం 300 నుండి 400 రూపాయల ఖర్చు మాత్రమే అవుతుందని ఇది పంట ప్రాథమిక దశ నుండి పంట కోత అయ్యేవరకు ఏర్పాటు చేసుకున్నట్లు అయితే చీడపీడలను అతి సమర్థవంతంగా అరికట్టే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయం ఇస్తానని అధికారి సందీప్ తో పాటుగా మహిళా రైతుహాొపాల్గొన్నారు

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 (మనవార్త ప్రతినిధి)**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బందిహాొపాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎమ్మెల్యేలు కడియం, నాయిని,రేవూరి,నాగరాజు



**-కాజీపేట దర్గా ఉత్సవాలకు రావాల్సిందిగా కోరిన దర్గా పీఠాధిపతి, హనుమకొండ జిల్లా ఎమ్మెల్యేలు...**
**హనుమకొండ జూలై 30(మనవార్త ప్రతినిధి):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి కాజీపేట ఉర్సు సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా. ఉత్సవాలకు సందర్భంగా నేడు టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి ,నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాష్ రెడ్డి,మరియు కాజీపేట దర్గా పీఠాధిపతి శ్రీ కుసూర్ పాషా తో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారిహాొకేఆర్హాొనాగరాజు.

## కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే బర్తీ చేయాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 30 (మనవార్త ప్రతినిధి)**
కొత్తగూడెం (లీగల్) : కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం లో దరఖాస్తు చేసియున్న 1900 మంది న్యాయవాదులను వెంటనే నోటరీలు గా నియామకం చేయలని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ భాధ్యులతో ఈ విషయం పై చర్చించి పెండింగ్ లో ఉన్న నోటరీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని ఐ.యల్.పి.ఏ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్. రాంచంద్రర్ రావు కు ఐ.యల్.పి.ఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావు కు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపిహాొకృష్ణహాొతెలిపారు.

## విద్యార్థులనుతల్లిదండ్రులు ఒత్తిడి చేయకూడదు కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్




**జులై 30 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి మున్సిపల్ కమీషనర్ ఈరోజు మైనారిటీ గర్ల్స్ కాలేజ్ లో పేరెంట్ టీచర్ మీటింగ్ కి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను తల్లిదండ్రులు ఒత్తిడికి గురిచేయకుండా వారిని చదవనివ్వాలని సూచించారు. అలాగే విద్యార్థులు క్రమం తప్పకుండా సమయపాలన పాటిస్తూ మంచిగా చదువుకోవాలని సూచించారు. అలాగే వ్యాస రచన పోటీల్లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోస్ ఫస్ట్. సెకండ్. థర్డ్. ప్రైజ్ లు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశం లో కాలేజ్ ప్రిన్సిపాల్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పర్యావరణ ఇంజనీర్ టీచర్స్. సిబ్బంది. తదితరులుహాొపాల్గొన్నారు

## మహానంది అవార్డు గ్రహీతులకు పాత్రికేయుల ఆత్మీయ సన్మానం



**గంభీరావుపేట. జూలై 30 మనవార్త ప్రతినిధి..** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంకు చెందిన ఇద్దరు పాత్రికేయ మిత్రులు ఇటీవల తెలుగు వెలుగు మహానంది అవార్డులను స్వీకరించిన సందర్భంగా తోటి పాత్రికేయల మిత్రులకు మండల విలేకరుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున శాలువాతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఇట్టి అవార్డులను వ్యవసాయ రంగంలో అధునాతన పాటిస్తూ మల్లేశం యాదవ్ కు వడ్రంగి కళ నైపుణ్యంలో రాణించిన సంతోష్ చారి లకు ఈ అవార్డు పొందడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు తమను తోటి పాత్రికేయ మిత్రులు సన్మానించినందుకు వారు మండల పాత్రికేయ మిత్రులకు కృతజ్ఞతలుహొతెలిపారు

## అధికారులు నిర్లక్ష్యం చేస్తే ఉద్యమం తప్పదు...



**–బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ హెచ్చరిక...**
**ఇల్లంతకుంట, జూలై 30 (మన ప్రతినిధి):**
వృత్తి ధర్మం పాటించక,కేవలం రిజిస్ట్రేషన్లు,ధృవీకరణ పత్రాల వరకే పరిమితమైన విధులు నిర్వహిస్తున్న ఇల్లంతకుంట స్థానిక ఎమ్మార్వో,ఎంపీడీవోలపై బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు అమర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అమర్ మాట్లాడుతూ ఎస్సీలకు రాజ్యాంగం మరియు ప్రత్యేక చట్టాల ద్వారా ఉన్న హక్కులను నిర్వీర్యం చేయడమే కాక,సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ శాఖలు పూర్తిగా విఫలమయ్యాయి అని తెలిపారు.భూ కబ్జాలు,ఇళ్ల అనుమతుల విషయంలో నిర్లక్ష్యంఎస్సీలకు చెందిన భూములు సంవత్సరాలుగా కబ్జాలో ఉన్నా,వాటిపై పట్టాలు జారీ చేయడంలో స్థానిక ఎమ్మార్వో అలసత్వం వహించడాన్ని ఆయన ఆవేదనతో ప్రస్తావించారు.అదే విధంగా,ఇళ్ల అనుమతుల విషయంలో స్థానిక ఎంపీడీవో కనీస అవగాహన లేకుండా,అర్హులైన దరఖాస్తుదారులను నిరుత్సాహపరుస్తున్నారని పేర్కొన్నారు.ప్రత్యేక చట్టాలపై అవగాహన కల్పించాలి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చట్టాల అమలే మార్గమని,వాటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఊరూరా కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం అవుతుందని ప్రభుత్వ శాఖలన్నింటినీ అమర్ గట్టి హెచ్చరికహొచేశారు.

## మరణించిన ఆశ కార్యకర్త కుటుంబానికి వైద్య బృందం చేయూత



**శంకరపట్నం:జూలై30(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** ఇటీవల మరణించిన ఆశ కార్యకర్త కుటుంబానికి తోటి వైద్య బృందం ఆర్థిక సహాయం అందించారు.శంకరపట్నం మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన మాతంగి భాగ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో అకాలమరణం చెందగా మండల వైద్యాధికారి గొట్టే శ్రవణ్ ఆధ్వర్యంలో వైద్యశాఖ బృందం,సిబ్బంది రూ.51వేల500 నగదును ఆమె కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన వైద్య బృందానికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ అధికారులు,వైద్య సిబ్బంది,ఆశ కార్యకర్తలుహొఉన్నారు.

## పోలీస్ డ్యూటీ మీట్ కు సర్వం సిద్ధం



**–వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్...**
**హనుమకొండ జూలై 30(మనవార్త ప్రతినిధి):**వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మామునూర్ పిటిసి వేదికగా రేపటి నుండి మూడు రోజులపాటు జరగనున్న తెలంగాణ పోలీస్ డ్యూటీ మీట్ 20 25 నిర్వహణకు సర్వం సిద్ధమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడించారు.డ్యూటీ మీట్ ఏర్పాట్లపై వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహణ ఇక్కడికి వచ్చిన అతిథులకు వసతి భోజన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగిహొతెలుసుకున్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి భజన మండలి సభ్యులకు వండర్ వరల్డ్ సర్టిఫికెట్ల పంపిణీ..



**ఇల్లంతకుంట,జూలై 30 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి భజన మండలి కళాబృందాలకు వండర్ వరల్డ్ సర్టిఫికెట్లను పంపిణీ చేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జానపద కళా మండలి మండల అధ్యక్షుడు కామల్ల ఎల్లేష్,యాదగిరి,సింగిరెడ్డి రమణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ,ఇటీవల జూలై 23న కరీంనగర్‌లోని కళాభారతిలో నిర్వహించిన ఆధ్యాత్మిక భజన మహోత్సవంలో జంగంరెడ్డిపల్లెకు చెందిన భజన బృందం విశేష ప్రతిభను కనబర్చిందని, 18మందికి వండర్ వరల్డ్ రికార్డు గుర్తింపుగా బుధవారం సర్టిఫికెట్లు అందజేసినట్టు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా కళాబృందాలు ప్రజలను ఆకట్టుకునే విధంగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈదుల రవీందర్ రెడ్డి,సభ్యులు చక్రధర్ రెడ్డి తదితరులుహొపాల్గొన్నారు.

## ఆగస్టు రెండో తేదీన జిల్లా స్థాయి యోగా పోటీల ఎంపిక నిర్వహిస్తాం: జిల్లా అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్



**చేగుంట జూలై 30 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చేగుంట మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఆగస్టు 2వ తేదీ నుండి జిల్లా స్థాయి యోగాసన క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్ తెలిపారు, మెదక్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, సీనియర్ ఏ సీనియర్ బి సీనియర్ సి బాల బాలికలు మహిళలు పురుషుల విభాగాలలో యోగాసన్న క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోటీలో పాల్గొనేవారు ఆగస్టు 2వ తేదీ ఉదయం 8 గంటల వరకు రిపోర్ట్ చేసుకోవాలని జిల్లా అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్ ప్రధాన కార్యదర్శి బుజగేందర్ రెడ్డి తెలిపారు, పోటీలో మెరుగైన ప్రతిభ కనబరిచిన మహిళలు పురుషులకు ఆగస్టు 7 8 తేదీలలో అదిలాబాద్ జిల్లాలో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ కు ఎంపిక అవుతారు జూనియర్ బాల బాలికలకు వచ్చే నెల ఆగస్టు మూడో వారంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని సబ్ జూనియర్ బాల బాలికలకు ఆగస్టు చివరి వారంలో పోటీలు ఉంటాయని వారు తెలిపారు, మరిన్ని వివరాలకు 9666632023, 9398055790,9398301289,9573296678 నంబర్లకు సంప్రదించాలనిహొవారుహొతెలిపారు.

## మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో వాహనాల తనిఖీ



**వాజేడు జులై 30 మనవార్త**
ఛత్తీస్గఢ్,తెలంగాణ రెండు రాష్ట్రల సరిహద్దులో ఉన్న పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులగూడెం గ్రామం శివారులో పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఎన్ ఎచ్ 163 జాతీయ రహదారిపై ఇరు రాష్ట్రలకు వెళ్లి వచ్చు వాహనాలను తనిఖీ చేశారు.జూలై 28 నుండి ఆగస్టు 3 వ తేదీ వరకు మావోయిస్ట్ వారోత్సవాల నేపథ్యంలో బుధవారం రోజున సివిల్,సీఆర్పీఎఫ్ సిబ్బందితో ప్రతి వాహనన్నీ క్షుణంగా తనిఖీలుహొనిర్వహించారు.

## 108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...



**–పద్మావతి దేవికి నవ కలశ పూర్వక పంచామృతాభిషేకాలు....**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 30 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి తిరుమల పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి నిత్యార్చనలు , నవ కలశ పూర్వక పంచామృతాభిషేకాలను నిర్వహించారు. బుధవారం రోజు సందర్భంగా శ్రీనివాసుడి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7:30 లకు శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శ్రీ పద్మావతి అమ్మవారి కి సహస్ర కుంకుమార్చన సేవను ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలుహొతెలియజేశారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలలో ఇందిరమ్మ కమిటీల జోక్యం తగ్గించాలి



**–ఎంపీడీవో కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు....**
**శంకరపట్నం:జూలై30(మనవార్త ప్రతినిధి నేరెళ్ళ సంతోష్)**
ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీడీవో కృష్ణప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,శంకరపట్నం మండలంలోని వివిధ గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాల కోసం ఎంపిక చేసిన లబ్ధిదారులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు సంతకాలు లేని జిరాక్స్ మంజూరి ప్రతులు పంపిణి చేస్తూ తామే ఇండ్లు ఇస్తున్నట్లు గ్రామాలలో ప్రచారం చేసుకుంటున్నారని,ఇట్టి పంపిణి కార్యక్రమాలలో పంచాయతీ కార్యదర్శులు సైతం హాజరవుతున్నారని,ఇది కాకుండా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులే ముగ్గులు పోస్తు ప్రజలను తప్పు దారి పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు.ఇందిరమ్మ కమిటీ సాకుతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యక్రమాలను నివరించాలని, ఇట్టి ఇందిరమ్మ కమిటీలను రద్దుచేసి లబ్దిదారుల ఎంపిక విధానంలో మరియు ఇంటి నిర్మాణ పర్యవేక్షణ అధికారులకే అప్పగించాలని డిమాండ్ చేస్తున్నామని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబందించి కేంద్ర ప్రభుత్వం వాటా కూడా చెల్లిస్తున్నందున ప్రొసిడింగ్ పత్రాలలో గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలు ముద్రించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జంగ జైపాల్,నాయకులు దాసారపు నరేందర్,కొయ్యడ అశోక్, అంతం రాజి రెడ్డి,రాసమల్ల శ్రీనివాస్,కనకం సాగర్,మందాడి జగ్గారెడ్డి, బిజిలి సారయ్య,సుదగోని సారయ్య,దాసరి సంపత్ తదితరులుహొపాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్ కోసం మౌలిక సదుపాయాలు, నాణ్యమైన ఆహారం తప్పనిసరి



**–కీసర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి సందర్శన....**

**మేడ్చల్–మల్కాజ్గిరి, జూలై 30 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపర్చేందుకు, కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకునే విధంగా తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలనీ, విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలనీ జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి ఆదేశాలు జారీ చేశారు. కీసరలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను ఆయన బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. కలెక్టర్ ఆదేశాలు విద్యార్థులకు యూనిఫార్ములు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్ సమయానికి అందించాలనే దానిపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం పౌష్టికంగా, సమయానికి అందించాలనీ స్పష్టమైన సూచనలు ఇచ్చారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. మౌలిక వసతులపై దృష్టి విద్యార్థులు తెలిపిన పరిసరాల్లో లైట్లు లేక ఇబ్బంది ఉన్న విషయంపై స్పందించి, వెంటనే లైట్లు ఏర్పాటు చేయాలని, చెత్త చెదారం లేకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్‌కి ఆదేశించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాన్ని పెంచేందుకు కంప్యూటర్లు సమకూర్చుకోవాలని సూచించారు. విద్యార్థులతో సాన్నిహిత్యం తరగతులను సందర్శించి, విద్యార్థులకే గణిత సమస్యలు బోర్డుపై రాయించి సమాధానాలు చేయించారు. అన్ని సబ్జెక్టులలో పట్టు సాధిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని విద్యార్థులను ప్రోత్సహించారు. వంటగదిని పరిశీలించి, పరిశుభ్రంగా నాణ్యమైన ఆహారం తయారు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలసి భోజనం చేసి, భోజనం రుచికరంగా ఉందని ప్రశంసించారు. ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ తరువాత కీసరలోని ఫెర్టిలైజర్ షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మను చౌదరి స్టాక్ రిజిస్టర్ పరిశీలించి ఎరువులు, పురుగుమందులు నిల్వ వివరాలు తెలుసుకున్నారు. రైతులు యూరియానే ఎక్కువగా వాడుతున్నందున, ఇతర ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించాలనీ వ్యవసాయ అధికారులకు సూచించారు. నకిలీ ఎరువులు, మందులు విక్రయించకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి, జిల్లా పాఠశాలల కన్వీనర్ జి. రజినీకాంత్, ప్రిన్సిపల్ టి. మహాలక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, వ్యవసాయ అధికారి మధవి తదితరులుహాపాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేదకు 50 బస్తాల ఉచిత సిమెంటు పంపిణీ



**జులై 30 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం గిరి కొత్తపల్లి గ్రామానికి చెందిన పోలే శ్రీకాంత్ అయిన నిరుపేద కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి సభ్యులు మరియు తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గిరి కొత్తపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మొన్న కురిసిన భారీ వర్షానికి ఇల్లు కూలిపోవడంతో ఈ విషయాన్ని నర్సంపల్లి మాజీ సర్పంచ్ హనుమాన్ రాథోడ్ ద్వారా తెలుసుకొని 50 బస్తాల ఉచిత సిమెంటును అందించడం జరిగింది అందుకుగాను ఆ నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లవేళలా వారి వెంటనే ఉంటామని కోరుకుంటూ... ఇంత పెద్ద మొత్తంలో సహాయం అందించినందుకు గాను జీవితాంతం రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేస్తూ.. ఉప్పల వెంకటేష్ పెద్ద మనసు చాటుకున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు, ఇట్లు నేనావత్ హనుమాన్ రాథోడ్ మాజీ సర్పంచ్ నర్సంపల్లి,మాడుగుల మండలం, రంగారెడ్డిహాజిల్లా.

## ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనది...




**–శంకర్ గౌడ్ సేవలు చిరస్మరణీయం...**

**–మండల విద్యాధికారి జయరాములు...**

**పెబ్బేరు.జూలై30 (మన వార్త ప్రతినిధి)**

యాపర్ల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పలుస శంకర్ గౌడ్ సేవలు చిరస్మరణీయం అని జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్,మండల విద్యాధికారి జయరాములు అన్నారు. బుధవారం పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వామన్ గౌడ్ మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని చక్కటి సమాజాన్ని ఏర్పరచటంలో ఉపాధ్యాయుల పాత్ర గణనీయమైనదని ఆయన వివరించారు. 36సంవత్సరాల తన ఉపాధ్యాయ జీవితంలో విద్యార్థుల అభ్యున్నతికి పాఠశాలల అభివృద్ధికి శంకర్ గౌడ్ ఎంతో కృషి చేశారని వామన్ గౌడ్ కొనియాడారు. పెబ్బేరు మండల విద్యాశాఖాధికారి జయరాములు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడికి శంకర్ గౌడ్ ఒక మార్గదశి అని అన్నారు. ఆయన ఉపాధ్యాయుల సమస్యలపై పాఠశాలల వసతులకోసం మంచి పోరాటం సాగించిన గొప్ప వ్యక్తి ఆయన అని పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమానికి కొత్తకోట మాజీ ఎంపీపి గుంత మౌనిక,పెబ్బేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కరె స్వామి,స్థానిక మాజీ సర్పంచులు నరేందర్ రెడ్డి,ఆనంద్ వీపనగండ్ల ఏంఇఓ నరసింహ,ప్రధానోపాధ్యాయులు నరసింహరావు, ఎవి రావు,సరస్వతీ, వేంకటరమణ,రమేష్ బాబు, విజయవర్ధిని,బసన్న, ఉపాధ్యాయ సంఘ నాయకులు బుద్ధారెడ్డి,సూర చంద్ర శేఖర్,కళాకారులు ఉమా మహేష్,సర్వారెడ్డి,వెంకటేష్ ఉపాధ్యాయులు వెంకటేష్ మొయినుద్దీన్,ఈశ్వర్ రెడ్డి శ్రీధర్ బాలమ్మ ఇందిర స్వరాజ్యం బాబు రెడ్డి తదితరులుహాపాల్గొన్నారు.

## వన మహోత్సవం..




**జమ్మికుంట, జులై 30( మన వార్త ప్రతినిధి):**

జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఇల్లంతకుంట మండలంలో మొక్కలు నాటారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇల్లంతకుంట సిరిసేదు బూజునూరు రైతు వేదికల వద్ద మొక్కలు నాటారు. అదేవిధంగా మండలంలోని వివిధ ఫర్టిలైజర్ దుకాణాల్లో యూరియా యొక్క నిల్వలు మరియు ఆన్లైన్ నమోదు వివరాల గురించి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాకేష్ మమత సంపత్ మరియు ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులు కార్యక్రమంలోహాపాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 30, మనవార్త.** ఘట్కేసర్ లో ఇందిరమ్మ పథకం కింద వచ్చిన 5 లక్షల రూపాయలు మంజూరు అయిన వారికి ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, అధ్యక్షులు ముత్యాలు యాదవ్. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో 6వ వార్డులో రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అర్హులందరికీ ఇండ్లు కట్టించి ఇవ్వడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని రానున్న రోజుల్లో రెండవ విడత కింద మల్లి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని పేదలకు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్ష రూపాయలు మంజూరు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం మహోత్సవం కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ మున్సిపాలిటీ లో పలు వార్డులో పలువురు నాయకుల సహకారంతో భూమి పూజ చేసుకున్నాం అని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీవీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, మైనార్టీ అధ్యక్షులు ఫరూక్,నాయకులు సిరాజ్, సత్తిరెడ్డి, రెహమాన్, నర్సింగ్ రావు,గోదా గణేష్ యాదవ్, సాయి యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులుహాపాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో వైద్యానికి పెద్దపీట..



**–లి ఇన్చార్జి ప్రణవ్....**

**జమ్మికుంట, జులై 30( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే ఎస్డిఎఫ్ ఫండ్ ద్వారా హుజురాబాద్,జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి చెరొక 15లక్షల రూపాయల చొప్పున 30 లక్షలు కేటాయించామని,అవి పనులు పూర్తి అయ్యాయని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శానిటేషన్,మెయింటినేన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని,ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,100 డెలివరీలు ఈ మధ్య కాలంలో జరిగాయని,రోగులకు మరింత భరోసా ఇచ్చేలా సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. హాస్పిటల్ అభివృద్ధికి వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి మరిన్ని నిధులు తీసుకొస్తామని అన్నారు. గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని,డాక్టర్ల కొరత లేకుండా చూసుకుంటామని దీనిపై కలెక్టర్,డి.ఎం.హెచ్.వో తో మాట్లాడామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెండెంట్ నారాయణ రెడ్డి,కాంగ్రెస్ నాయకులుహాపాల్గొన్నారు.

## ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు నవీన్ రెడ్డి సాయం...



**ఇల్లంతకుంట, జూలై 30 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి ప్రవీణ్ ప్రమాదవశాత్తు భవనంపై నుండి జారిపడి హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు. మరోవైపు,అదే గ్రామానికి చెందిన కోలపురం బాలయ్య గారు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై కరీంనగర్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శ్రీ కేతిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి గారు మానవతా దృక్పథంతో స్పందించారు. బుధవారం రోజున ఇద్దరికి రూ.5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఇరుకుటుంబాల సభ్యులు నవీన్ రెడ్డి గారిని కలిసి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. సహాయం చేసిన విధానానికి పలువురు గ్రామస్థులు అభినందనలుహాతెలియజేశారు.

## ఇందిరానగర్ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి హర్షణీయం



**– ఇందిరా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బివి నరసింహారెడ్డి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 30, మనవార్త.**

చర్లపల్లి లోని తమ కాలనీలో అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించేందుకు కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని ఇందిరానగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బి. వి. నరసింహారెడ్డి పేర్కొన్నారు. జలమండలి నుంచి 15 లక్షల రూపాయలు తో చేపట్టనున్న యూజిడి పైప్ లైన్ నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి, భాస్కరాచారి మాట్లాడుతూ యు జి డి పైప్లైన్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసేలా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కాటేపల్లి శివారెడ్డి, ప్రతినిధులు సారా అనిల్ కుమార్, రాధా కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, రాంప్రసాద్, పిట్టల విజయ్ వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేమురి మహేష్ గౌడ్,మొగిలి రాఘవరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, దాసరి కనకయ్య, జై కృష్ణ, సందీప్, శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, సాయిబాబా,నాయక్ తదితరులుహాపాల్గొన్నారు.

## సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం



**–జిల్లా సైబర్ సెల్ (డి 4సి)వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం....**

**వేములవాడ జూలై 30 (మన వార్త)**

రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం లోని హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాల లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులకు పలు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ముఖ్యం గా ఓ టీ పి ఫ్రాడ్, ఏ పి కే ఫైల్ ఫ్రాడ్ అదేవిదంగా సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు తమను తాము ఎలా రక్షించుకోవాలి,సైబర్ మోసగాళ్ల నుండి విద్యార్థులు ఎలా సురక్షితంగా ఉండగలరు,సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సరిగ్గా నిర్వహించడం మరియు సురక్షితంగా ఉపయోగించడం, విద్యార్థులు మరియు సాధారణ ప్రజలపై సైబర్ నేరాల ప్రభావం,షాపింగ్ అప్లికేషన్‌లను ఉపయోగిస్తున్నప్పుడు ప్రమాదాలు మరియు జాగ్రత్తలు, ఏ పీ కె ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం మరియు ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు,సైబర్ మోసానికి గురి అయితె డయల్ 1930 కి వెంటనే నేరం గురించి తెలియజేసి ఫిర్యాదు నమోదు చేయటం వంటి విషయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైబర్ సెల్ నుండి రాజు, శ్రీకాంత్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ రాజశేఖర్ మరియు విద్యార్థులుహాపాల్గొన్నారు.

# ప్రేమ పయనంలో..



నరేష్ ఆగస్త్య, రబియా ఖాతూన్ జంటగా నటించిన చిత్రం 'మేఘాలు చెప్పిన ప్రేమకథ'. విపిన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమాదేవి కోట నిర్మాత. మ్యూజికల్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం ఆగస్ట్ 22న విడుదల కానుంది. శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇదని..వినోదం, భావోద్వేగాలు ప్రధానంగా ఆకట్టుకుంటుందని దర్శకుడు తెలిపారు. ఫ్యామిలీ ఎలిమెంట్స్‌తో పాటు హృదయాన్ని స్పృశించే ప్రేమకథతో ఈ సినిమా అందరినీ మెప్పిస్తుందని హీరో నరేష్ ఆగస్త్య అన్నారు. రాధిక శరత్‌కుమార్, తనికెళ్ల భరణి, విద్యుల్లేఖ, సుమన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జస్టిన్ ప్రభాకరన్, రచన-దర్శకత్వం: విపిన్.

# యుద్ధంలో ఆయుధాన్ని నేను..!






హృతిక్‌రోషన్, ఎన్టీఆర్ నటిస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్-2' ప్రమోషన్స్ ఊపందుకున్నాయి. ఎన్టీఆర్ హిందీలో నేరుగా నటించిన తొలిచిత్రమిదే కావడంతో ఆయన అభిమానులు కూడా ఈ సినిమా కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 14న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో శుక్రవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలిచాయి. ఎన్టీఆర్, హృతిక్‌రోషన్ నువ్వానేనా అనే రీతిలో పోటాపోటీ నటనను కనబరిచారు. 'ఎవరూ చేయలేని పనిని నేను చేసి చూపిస్తాను. ఎవరూ పోరాడలేని యుద్ధాన్ని నేను పోరాడతాను, నేను యుద్ధంలో ఆయుధాన్ని..చస్తా లేదా చంపుతా' అంటూ ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకునేలా ఉంది. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందించిన ఈ చిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ విడుదల చేయనుంది.

# హీరో ఆరడుగులున్నా డోంట్‌కేర్...



ఎత్తు అనేది పెద్ద సమస్యేం కాదు. అదే సమస్య అనుకుంటే రష్మిక నేషనల్ క్రష్ అయ్యేదా..? నిత్యామీనన్ ఇంతమందికి అభిమాన నటిగా ఎదిగేదా..?' అంటూ అంతెత్తు లేచించి తమిళ అందం ఇవానా. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో 'మన హీరోల్లో ఎక్కువమంది టాల్ బాయ్స్ కదా..! మీరేమో షార్ట్.. ఇబ్బంది కాదా..? అని ఓ విలేకరి అడగ్గా ఆమె పై విధంగా స్పందించారు. ఇంకా చెబుతూ 'హీరో ఎంత హైట్ ఉన్నా మేనేజ్ చేయగల కెపాసిటీ నాకుంది. నటికి టాలెంట్ ముఖ్యం. హావభావాలతో, అందంతో మెప్పించడం ముఖ్యం. తెరపై ఎత్తును ఎవరూ చూడరు. ఎవర్ని ఎలా చూపించాలనేది డీవోపి చేతిలో ఉంటుంది. ఇప్పుడున్న టెక్నాలజీకి నన్ను హైట్‌గా చూపించడం పెద్ద పనేం కాదు. ఆరడుగుల హీరో పక్కన కూడా నటించి మెప్పించగల సామర్థ్యం నాకుంది.' అంటూ చెప్పుకొచ్చింది ఇవానా. 'లవ్‌టుడే' సినిమాతో తెలుగులోనూ గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాలభామ.. రీసెంట్‌గా 'సింగిల్' సినిమాతో తెలుగులో నేరుగా విజయాన్ని అందుకుంది. ప్రస్తుతం త్రినాథరావు నక్కిన సినిమాలో కథానాయికగా ఇవానా ఎంపికైనట్టు వార్తలొస్తున్నాయి.

# పరుగులు పెడుతున్న ఉస్తాద్ భగత్ సింగ్..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. గతంలో ఈ కాంబినేషన్‌లో వచ్చిన 'గబ్బర్ సింగ్' బ్లాక్‌బస్టర్ కావడంతో, ఇప్పుడు ఈ ప్రాజెక్టుపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, రాజకీయాలతో ఎంత బిజీగా ఉన్నా, ఈ సినిమా షూటింగ్‌కి తగినంత సమయం కేటాయిస్తున్నారు. అంకితభావంతో సినిమాపై పూర్తి దృష్టిపెడుతూ షూటింగ్‌ను వేగవంతం చేస్తున్నారు. ఇటీవల చిత్ర బృందం అత్యంత కీలకమైన క్లైమాక్స్ సీన్ షూటింగ్‌ను పూర్తిచేసింది. దర్శకుడు హరీష్ శంకర్, ఈ సన్నివేశాన్ని భావోద్వేగాలు, యాక్షన్ నేపథ్యంలో తెరకెక్కించినట్టు సమాచారం. ఈ పవర్‌ఫుల్ సీక్వెన్స్‌ని ప్రఖ్యాత కొరియోగ్రాఫర్ నబకాంత మాస్టర్ కంపోజ్ చేశారు. పవన్ కళ్యాణ్ పవర్ ఫుల్ నటనతో ఈ సన్నివేశం ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేయనుందని చిత్ర బృందం భావిస్తోంది. చిత్రీకరణ అనంతరం పవన్ కళ్యాణ్, యాక్షన్ బృందానికి ఫోటోలు షేర్ చేస్తూ.. క్లైమాక్స్ సీన్ గొప్పగా రూపుదిద్దినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సీక్వెన్స్ అద్భుతంగా రావడం పట్ల పవన్ కళ్యాణ్ సైతం హర్షం వ్యక్తం చేశారు. షూటింగ్ పూర్తి అయిన తర్వాత నబకాంత టీమ్ లోని అందరికీ ఆయన ఫోటోగ్రాఫ్స్ ఇచ్చారని చిత్రబృందం స్పష్టం చేసింది.. 'గబ్బర్ సింగ్' లాంటి సూపర్ డూపర్ హిట్ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇక ఈ చిత్రంలో శ్రీలీల , రాశీఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను పార్థిబన్, కె. ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, 'కేజీఎఫ్' ఫేమ్ అవినాష్, నాగ మహేష్, 'టెంపర్' వంశీ తదితరులు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని మరియు వై. రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. మాస్, యాక్షన్ ప్రియుల్ని ఆకట్టుకునే విధంగా సినిమా రూపుదిద్దుకుంటోందని నిర్మాతలు హామీ ఇస్తున్నారు. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. పవన్ కళ్యాణ్ స్టైల్, హరీష్ శంకర్ డైరెక్షన్, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ మరోసారి మిరాకల్ చేయబోతుందనే నమ్మకంతో అభిమానులు ఉన్నారు.

# ఆసీస్ క్లీన్‌స్వీప్.. 5-0తో టీ20 సిరీస్ కైవసం




సెయింట్ కిట్స్ : వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా వరుసగా 8వ విజయంతో ఘనంగా ముగించింది. మూడు టెస్టులు, ఐదు టీ20లు ఆడేందుకు కరీబియన్ గడ్డపై అడుగిడిన ఆసీస్.. టెస్టులను క్లీన్‌స్వీప్ చేయగా తాజాగా టీ20 సిరీస్‌లోనూ ఐదింటికి ఐదూ గెలిచింది. సోమవారం జరిగిన చివరి మ్యాచ్‌లో ప్రత్యర్థికి మొదట బ్యాటింగ్ అప్పగించిన కంగారూలు.. ఆ జట్టు నిర్దేశించిన 171 పరుగుల లక్ష్యాన్ని మరో మూడు ఓవర్లు మిగిలుండగానే ఏడు వికెట్లు కోల్పోయి ఛేదించారు. ఈ సిరీస్ ఆసాంతం రాణించిన కామెరూన్ గ్రీన్ (32)తో పాటు మిచెల్ ఒవెన్ (37) ధాటిగా ఆడగా ఆఖర్లో ఆరోన్ హార్డీ (28లి) మెరుపులతో ఆ జట్టు ఘనవిజయాన్ని సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన విండీస్.. హెట్‌మెయర్ (52), రూథర్‌ఫర్డ్ (35) రాణించడంతో పోరాడే స్కోరును సాధించింది. మ్యాచ్‌లో మూడు వికెట్లు తీసిన డ్వార్షియస్ (3/41)కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, గ్రీన్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులు దక్కాయి.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH**. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882**,Email:Mana vaartha tg. Daily@gmail.com